

పాలకొల్లులో తెలుగులో తీర్పు

తెలుగు భాషాప్రియుల హర్షం

ప్రజాశక్తి - పాలకొల్లు

ప్రపంచ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పాలకొల్లు ప్రధాన పౌర న్యాయమూర్తి (కనిష్ట విభాగం) అకా పవన్‌కుమార్ బుధవారం తెలుగులో తీర్పును వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి బుధవారం మాతృభాషా దినోత్సవం సందర్భంగా వాస్తవ దావా సంఖ్య 92/2018 లో తీర్పును వెల్లడించారు. పాలకొల్లు బార్ అసోసియేషన్ సభ్యులు, తెలుగు భాష ప్రియులు తెలుగులో తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు.




భీమవరం ప్రజల నుంచి ఎంతో నేర్చుకున్నాను

కులాల మధ్య చిచ్చు పెడుతున్న జగన్‌కు బుద్ధి చెప్పాలి

జనసేన అధినేత పవన్ కళ్యాణ్

భీమవరంలో సుడిగాలి పర్యటన



టిడిపి, జనసేన నేతలతో సమావేశమైన పవన్‌కళ్యాణ్

ప్రజాశక్తి - భీమవరం

భీమవరం ప్రజల నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని జనసేన అధినేత కొణిదెల పవన్‌కళ్యాణ్ అన్నారు. పెదఅమిరంలోని నిర్మలాదేవి ఫంక్షన్ హాలులో బుధవారం భీమవరం నియోజకవర్గ జనసేన నేతలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు వంటివారు ఏఒక్క కులానికి చెందినవారు కాదన్నారు. టిడిపి, జనసేన అధికారంలోకి వచ్చిన తర్వాత పొట్టి శ్రీరాములు దివ్యస్మృతి ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. తన రాజకీయ అంతిమ లక్ష్యం ప్రజలకు మేలు చేయడం, సమాజంలో సుస్థిరత సాధించడమేనన్నారు. బిసిలకు అంత చేశాం, ఇంత చేశామని చెబుతున్న జగన్ అసలేం చేశారని ప్రశ్నించారు. 2016లో సోషల్ ఇంజినీరింగ్ ప్రక్రియ మొదలుపెట్టానన్నారు. రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధికి కొత్త నాయకత్వం రావాలన్నారు. వైసిపి ఎంఎల్‌సి అనంతబాబు దళిత యువకుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేస్తే జైలు నుంచి వచ్చిన అనంతబాబుకు 10 వేల మందితో ఊరేగింపు చేయడం అత్యంత దారుణమన్నారు. భీమవరం ఎంఎల్‌ఎకు, తనకు ఎలాంటి శత్రుత్వం లేదన్నారు. బంధుత్వం వేరు, రాజకీయం వేరని తెలిపారు. జగన్ కుటుంబాలను విచ్ఛిన్నం చేయాలనుకున్నాడని, అదే తన కుటుంబంలో జరిగిందని అన్నారు. సొంత చెల్లికి ఆస్తి ఇవ్వలేనివాడు, మనకి వాటా ఎలా ఇస్తారని వ్యాఖ్యానించారు. సమావేశంలో జనసేన నేతలు కనకరాజు సూరి, జుత్తిగ నాగరాజు పాల్గొన్నారు.



ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

ఎన్నికల్లో డబ్బు ఖర్చు చేయొద్దని నేను చెప్పలేదు

2019లో జరిగిన ఎన్నికల్లో డబ్బులు ఖర్చు చేయొద్దని తాను చెప్పలేదని పవన్ అన్నారు. కూడా తిరిగే వాళ్లకు కనీసం భోజనమైనా పెట్టాలన్నారు. పదేళ్లలో డబ్బుకు ఓట్లు కొనలేని రాజకీయాలు వస్తే బాగుంటుందన్నారు.

జనసేనలో ముత్యాల రత్నం దంపతుల చేరిక

ఆకివీడుకు చెందిన డిసిసిబి మాజీ ఛైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు (రత్నం) ఆయన సతీమణి ఉమాదేవి జనసేనలో చేరారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రత్నం దంపతులకు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాకినాడకు చెందిన మల్లాడి రాజేంద్రప్రసాద్ పవన్ సమక్షంలో జనసేనలో చేరారు.

మంగళగిరి తిరిగెళ్లిన పవన్

భీమవరం పర్యటనకు వచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఇంటికి చేరుకుని టిడిపి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు, ముఖ్య నేతలతో భేటీ అయ్యారు. అనంతరం భీమవరం మాజీ ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు, బిజెపి సీనియర్ నేత పాకా వెంకట సత్యనారాయణ ఇళ్లకు పవన్ వెళ్లి వారితో సమావేశమయ్యారు . అక్కడ నుంచి నేరుగా పెద అమిరంలోని నిర్మలాదేవి ఫంక్షన్ హాల్‌కు చేరుకుని భీమవరం నియోజకవర్గ ముఖ్యనేతలు, వీర మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం పవన్‌కళ్యాణ్ వైసిపి ఉండి నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి గోకరాజు రామరాజు (రామం) ఇంటికెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. అక్కడినుంచి కాస్మోపాలిటన్ క్లబ్ సమీపాన హెలీప్యాడ్‌కు చేరుకుని హెలికాప్టర్లో మంగళగిరి తిరిగి వెళ్లారు. బిజెపి అధిష్టానం నుంచి ఢిల్లీ రావాలని పిలుపు రావడంతో హుటాహుటీన భీమవరం నుంచి పవన్ బయలుదేరినట్లు జనసేన

పట్టణంలో భారీ ర్యాలీ... గట్టి పోలీస్ బందోబస్తు

పవన్ పర్యటన నేపథ్యంలో భీమవరం పట్టణంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పది మంది ఎస్‌ఐలు, నలుగురు సిఐలు, 43 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 88 మంది కానిస్టేబుళ్లతోపాటు మహిళ ఎస్‌ఐలు, కానిస్టేబుల్స్‌తో కలిపి 186 మంది బందోబస్తు నిర్వహించారు. హెలీప్యాడ్ నుంచి పవన్ కాన్వాయ్ వెంట జనసైనికులు భారీ ర్యాలీ నిర్వహించారు. దారి పొడవునా పవన్ ప్రజలకు, అభిమానులకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు.

పవన్‌పై ఆగ్రహించిన తెలుగు తమ్ముళ్లు

టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఇంటికొచ్చిన పవన్‌కళ్యాణ్ భీమవరం నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలను కలిసేందుకు టిడిపి జిల్లా కార్యాలయ ఆవరణలో ఏర్పాట్లు చేశారు. దీంతో నియోజకవర్గానికి చెందిన ముఖ్య నేతలు, కార్యకర్తలు అంతా ఉదయమే అక్కడికి చేరుకున్నారు. అయితే టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీలతో భేటీ అనంతరం పవన్ తెలుగు తమ్ముళ్లను కలిసేందుకు వెళ్తున్న సందర్భంలో పెద్దసంఖ్యలో అభిమానులు రావడంతో ఆ ప్రదేశానికి చేరుకోవడం ఇబ్బందైంది. దీంతో పవన్ సీతారామలక్ష్మి ఇంటి పైనుంచి తెలుగు తమ్ముళ్లకు అభివాదం చేసి అక్కడ నుంచి వెనుదిరిగారు. దీంతో తమను పవన్ కళ్యాణ్ కలవకపోవడంపై తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను కలుసుకోలేని పవన్ రానున్న రోజుల్లో ప్రజలను ఎలా కలుస్తారనిప్రశ్నించారు. జనం ఎక్కువ ఉంటే పవన్ బయటికి రారా అని ఆగ్రహించారు. వీరవాసరం మండలానికి చెందిన టిడిపి నేతలు వీరవల్లి చంద్రశేఖర్, గోపీ తమకు తగిన మర్యాద దక్కిందంటూ మరోసారి సమావేశానికి భీమవరం రాబోమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో టిడిపి మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి తెలుగు తమ్ముళ్లను సముదాయించే ప్రయత్నం చేశారు. అయినా వినకపోవడంతో పితాని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందర్నీ కలుసుకోవాలని పవన్ ఇక్కడికి వచ్చారని, అయితే కలిసేందుకు వీలు లేకపోవడంతో వెనుదిరిగారని చెప్పారు. పార్టీ ఇచ్చిన ఆదేశాలకు లోబడి సమావేశాలు పెడతామని అన్నారు.

ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ




అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అధికారులు తుచ తప్పకుండా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ అన్నారు. ఏఒక్క పార్టీకీ అనుకూలంగా వ్యవ హరించరాదని అధి కారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళిపై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణా తరగతుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు ఎంతో కీలకమైందన్నారు. నోటిఫికేషన్ విడుదలైన వెంటనే మోడల్ కోడ్ అమల్లోకి వస్తుందని, కౌంటింగ్ పూర్తయ్యేవరకు వరకు అమలు చేయాల్సి ఉంటుందన్నారు. అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు ఎంసిసి వర్తిస్తుందన్నారు. కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే కార్యాలయాల్లో ఉన్న వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఫోటోలను, సంక్షేమ పథకాల ఫ్లెక్సీలను కచ్చితంగా తొలగించాల్సి ఉంటుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల ఫ్లెక్సీల తొలగింపు, నేతల విగ్రహాలను వస్త్రంతో మూసివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్.అప్పారావు, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కీర్తికిరణ్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, కలెక్టరేట్ పరిపాలనాధికారి పిహెచ్‌జిఆర్.పాపారావు, ఎన్నికల తహశీల్దార్ సిహెచ్.దుర్గాప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ఎం.సన్యాసిరావు, వివిధ శాఖల ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

అగ్రిల్యాబ్‌లతో తీరనున్న రైతుల కష్టాలు

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



ఆక్వా టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ప్రసాదరాజు

ప్రజాశక్తి - నరసాపురం

ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌లతో రైతుల కష్టాలు తీరనున్నాయని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. అన్నదాతలు నకిలీ విత్తనాలతో మోసపోకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. బుధవారం స్థానిక అగ్రికల్చర్ మార్కెట్ యార్డు ఆవరణలో రూ.1.22 లక్షలు నాబార్డు నిధులతో నిర్మించిన డాక్టర్ వైఎస్‌ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాసిరకం ఇన్‌పుట్స్ బారిన పడకుండా ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. విత్తనాలే కాకుండా ఎరువులు, పురుగుమందులు, చేపలు, రొయ్యల చెరువులకు సంబంధించిన అన్ని రకాల టెస్టులను రైతులు ఉచితంగా పొందవచ్చన్నారు. దీనిద్వారా భూసార పరీక్షలు కూడా ఉచితంగా పొందవచ్చని తెలిపారు. ఈ ల్యాబ్‌లను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ, జెడ్‌పిటిసిలు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ, ఎంపిపి మైలాబత్తుల సోనీ, వైస్ ఎంపిపి ఉంగరాల రమేష్‌నాయుడు, ఆత్మ కమిటీ ఛైర్మన్ కడలి రాంబాబు, ఎంపిటిసి దాయం వెంకట్రావు, పోలీస్ గృహనిర్మాణ సంస్థ డైరెక్టర్ పోలిశెట్టి గోపీనాథ్, జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్‌విివిఎస్.ప్రసాద్, వ్యవసాయశాఖ ఎడి ఈదా అనిల్‌కుమారి, ఎఒలు రాజశేఖర్, అబ్దుల్ రహీం, ఎఫ్‌డిఒలు ఏడుకొండలు, కొల్లాటి భారతి పాల్గొన్నారు.

అసమానతల్లేని సమాజం కమ్యూనిజంతోనే సాధ్యం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీతారాం

ప్రజాశక్తి - భీమవరం

దోపిడీ, అసమానతల్లేని సమాజం కమ్యూనిజంతోనే సాధ్యమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం అన్నారు. స్థానిక మెంటేవారితోటలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో లెనిన్ శతవర్ధంతి సందర్భంగా రెడ్‌బుక్ డే కార్యక్రమాన్ని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథి మంతెన సీతారాం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రెడ్‌బుక్ డేకు పిలుపునిచ్చామన్నారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని, వాటిని చైతన్యపూరిత అధ్యయనం ద్వారానే తిప్పికొట్టాలన్నారు. లెనిన్ సమాజాన్ని పూర్తిగా అధ్యయనం చేయడం ద్వారానే రష్యాలో కార్మికవర్గ రాజ్యాన్ని ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. మానవ సమాజం అసమానతలు లేకుండా అభివృద్ధి చెందాలంటే ప్రకృతి సంపద అందరికీ సమానంగా అందిన నాడే సాధ్యమన్నారు. దేశంలో 50శాతం సంపద వంద మంది చేతుల్లోనే ఉందని చెప్పారు. మరోపక్క ప్రజలు కొనుగోలు శక్తి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో దోపిడీకి వ్యతిరేకంగా, కార్మికవర్గ రాజ్యాధికారం కోసం పోరాడాలని సీతారాం విజ్ఞప్తి చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ, ఎం.వైకుంఠరావు, నాయకులు ఇంజేటి శ్రీనివాస్, బి.చైతన్యప్రసాద్, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, బి.వరలక్ష్మి, కె.అబద్ధం తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలి

ప్రధానోపాధ్యాయులతో డిఇఒ వెంకటమరణ సమావేశం

ప్రజాశక్తి - పోడూరు

పోడూరులో ఉన్న కల్నల్ డిఎస్.రాజు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాలకొల్లు, పోడూరు, ఆచంట, పెనుగొండ మండలాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం బుధవారం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పదో తరగతిలో మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని సూచించారు. పరీక్షల పట్ల ఎలాంటి భయం లేకుండా ఏకాగ్రతతో చదవాలని, విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యం నింపడానికి విజయానికి నాలుగు సూత్రాలు చెబుతూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేవరకూ నిరవధిక సమ్మె

6వ రోజుకు వ్యవసాయ పరిశోధన కేంద్రం కాంట్రాక్ట్ కార్మికుల పోరాటం




మార్టేరులో సమ్మె చేస్తున్న వ్యవసాయ వరి పరిశోధన కేంద్రం కార్మికులు

ప్రజాశక్తి - ఆచంట

వ్యవసాయ పరిశోధన కేంద్రాల్లోని కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించేవరకూ నిరవధిక సమ్మె కొనసాగిస్తామని సిఐటియు నాయకులు కూసంపూడి సుబ్బరాజు అన్నారు. సమస్యలు పరిష్కరించాలని మార్టేరు వ్యవసాయ వరి పరిశోధనా కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్లు సుమారు 85 మంది ఆరు రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం, ఆచార్య ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం యాజమాన్యం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఏళ్ల తరబడి పని చేసినా ఎటువంటి ప్రయోజనాలు లేకుండా ఒట్టి చేతులతో ఉద్యోగ విరమణ చేస్తున్న కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం పరిధిలోని మార్టేరు కేంద్రం కార్మికులకు ప్రమాదాలు సంభవించినప్పుడు కాంట్రాక్టర్‌కు అప్పగించడం వల్ల పలువురు కార్మికులు నిర్లక్ష్యానికి గురయ్యారన్నారు. ఆ బాధ్యత పరిశోధన కేంద్రం అధికారులే తీసుకుని వైద్యం చేయించాలని డిమాండ్ చేశారు. కార్మికులు డ్యూటీలో చనిపోతే ఎటువంటి నష్ట పరిహారం రావట్లేదని, సహజ, ప్రమాదవశాత్తు మరణానికి రూ.రెండు లక్షలు, రూ.ఐదు లక్షల చొప్పున చెల్లించాలని కోరారు. సమస్యలు పరిష్కారమయ్యేవరకు సమ్మె కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చుక్కా దుర్గ, నాగలక్ష్మి, సావిత్రి గోవర్ధన, నాగరాజు, కుమార్, కిరణ్ పాల్గొన్నారు.

పాఠశాలలో డివైఇఒ శ్రీరామ్ తనిఖీలు



డివైఇఒ శ్రీరామ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - కాళ్ల

మండలంలోని ఏలూరుపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పశ్చిమగోదావరి జిల్లా డిప్యూటీ విద్యా శాఖాధికారి డి.శ్రీరామ్ బుధవారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి తరగతి గదుల్లో విద్యార్థులకు అందించే బోధనా తీరుపై వారికి పలు సూచనలు, సలహాలు అందించారు. పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగేలా చూడాలని సూచించారు. పలు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణంరాజు, పి.యేసుదాసు, పి.మోహన్‌రావు, ఎం.వెంకటస్వామి, కె.సత్యనారాయణ, ఎం.రామలింగకుమార్, డి.సుబ్రహ్మణ్యంరాజు, భాస్కర వరం పాల్గొన్నారు.

కృషి, పట్టుదల @ విజయం

ఆక్వా రైతు కుమార్తె ఎస్‌ఐగా ఎంపిక

తొలిప్రయత్నంలోనే సాధించిన సోనియా



తల్లిదండ్రులతో సోనియా

ప్రజాశక్తి - నరసాపురం

కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని తీర ప్రాంతానికి చెందిన ఆక్వా రైతు కుమార్తె నిరూపించారు. తీర ప్రాంతంలో ఓ మారుమూల పల్లెలో ఓ సాధారణమైన ఆక్వా రైతు కుటుంబంలో పుట్టి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపించి సివిల్ ఎస్‌ఐగా ఎంపికైంది సోనియా. నరసాపురం మండలానికి తీర ప్రాంతమైన వేములదీవి వెస్ట్ గ్రామంలోని గొంది ప్రాంతానికి చెందిన బొక్క వెంకటేశ్వరరావు, సరోజ దంపతుల కుమార్తె బొక్కా సోనియా ఇటీవల పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన సబ్ ఇన్‌స్పెక్టర్ పరీక్షల్లో తొలి ఫలితాల్లో ప్రతిభ కనబరిచి సివిల్ ఎస్‌ఐగా ఉద్యోగాన్ని సాధించింది. వెంకటేశ్వరరావు, సరోజ దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. సోనియా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తి చేసింది. నరసాపురం వెళ్లాలంటే తీర ప్రాంతమైన వేములదీవి నుంచి 20 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. ఇంటర్, డిగ్రీ పట్టణంలోని శ్రీ సూర్య జూనియర్, డిగ్రీ కళాశాలలో పూర్తి చేసింది. ఆర్థిక ఇబ్బందులతోనే చదువును పూర్తి చేసింది. ఆర్థిక ఇబ్బంది కారణంగా అతి తక్కువ కాలమే విజయవాడలోని శ్రీధర్ సీసీ అకాడమిలో ఆరు నెలల పాటు కోచింగ్ తీసుకుంది. ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో ఓపెన్ క్యాటగిరిలో 212 మార్కులు సాధించి సునాయసంగా సివిల్ ఎస్‌ఐ ఉద్యోగం తొలి ప్రయత్నంలోనే సాధించింది. ప్రస్తుతం పోలీసు ఉద్యోగం అంటే ఓ క్రేజ్. పోలీస్ ఉద్యోగం సాధించడం చాలా కష్టం. అభ్యర్థులు లక్షల్లో ఉన్నప్పటికీ పోస్టులు సంఖ్య వందల్లో ఉంటాయి. వీరందరినీ దాటుకుని సోనియా మారుమూల తీర ప్రాంతం నుంచి ఓ సబ్‌ఇన్‌స్పెక్టర్ స్థాయికి చేరింది. పోలీసు ఉద్యోగులకు ఫిలిమ్స్, దేహదారుఢ్య పరీక్షలు పూర్తయినవారికి తుది పరీక్ష ఉంటుంది. తుది పరీక్షల్లో మెరిట్ ఆధారంగా ప్రతిభ కనబరిచిన వారికి ఉద్యోగం వస్తుంది. నోటిఫికేషన్లు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో సోనియా నిరుత్సాహపడకుండా కరోనా వంటి సమయంలో కూడా పుస్తకాలను చదువుతూ ప్రాక్టీస్ చేసుకుంటూ ఉండేది. తల్లికి ఇంటి పనిలో సాయం చేస్తూ, తండ్రి ఆక్వా రైతు వెంకటేశ్వరరావుకు చేదోడువాదోడుగా ఉండేది.

2014లో ఎస్‌ఎస్‌సి 7.8, 2014-16లో ఇంటర్ (ఎంపిసి) 863, 2016-19లో డిగ్రీ (బిఎస్‌సి) 94 శాతం మార్కులతో ప్రతిభ కనబరుస్తూ చదువు కొనసాగించింది. చదువు పూర్తయిన నాటి నుంచి పుస్తకాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించేది. తను డిగ్రీ సైన్స్ స్టూడెంట్ కావడంతో అర్థమెటిక్, రీజనింగ్‌తో పాటు చరిత్ర, పాలిటి, ఎకనామి, తెలుగు, ఇంగ్లీష్ కరెంట్ అఫైర్స్, జికె, జనరల్ సైన్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టింది. సోనియా నోటిఫికేషన్ రాకముందు నుంచి తల్లిదండ్రులకు దూరంగా విజయవాడలోని చిన్నపాటి ఇరుకు గదిలో ఉండి చదువుకునేది. ఉదయం 4:30 నుంచి 6:30 వరకు విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో రన్నింగ్ ప్రాక్టీస్ చేసేది. రూమ్‌కి వచ్చి వంట చేసుకుని మళ్లీ నడుచుకుంటూ దగ్గరలోని ప్రభుత్వ లైబ్రరీకి వెళ్లి చదువుకుంటూ ఉండేది. పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే కష్టం తప్పదని భావించిన సోనియా కేవలం పది నిమిషాలు మాత్రమే భోజనానికి కేటాయించింది. రాత్రి ఫ్రెండ్స్‌తో సబ్జెక్టులపై డిస్కషన్ చేసేది. తన పట్టుదలను చూసిన వరుసకు అన్నయ్య అయ్యే భీమవరంలోని డిస్టిక్ హెడ్ క్వార్టర్స్‌లో పనిచేసే కానిస్టేబుల్ బొక్కా దుర్గాప్రసాద్ ఆర్థిక సాయం చేస్తూ తనకు తెలిసిన విలువైన సలహాలు సూచనలు అందించేవాడు. తనకు భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగం సాధించాలని ఆశ ఉందని సోనియా తెలిపారు.

నా కల నెరవేర్చింది

బొక్కా వెంకటేశ్వరరావు, సోరియా తండ్రి



ఎన్నో అవమానాలు, హేళన చేసేవారు. ఆడపిల్లకు చదివేందుకు, పెళ్లి చేసేయండి ఓ పని అయిపోతుంది కదా అనేవారు. అమ్మాయి ఏమైనా చూస్తోందా అని ఉచిత సలహాలు ఇచ్చేవారు. అవ్వన్ని పట్టించుకోకుండా వెన్నంటే ఉండి ప్రోత్సహించాను. ఈ రోజు నా కుమార్తె నా కల నెరవేర్చింది. చాలా ఆనందంగా ఉంది.

ఉన్నత ఉద్యోగం సాధించడమే లక్ష్యం

బొక్కా సోనియా



పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో పోలీస్ ఉద్యోగానికి ప్రిపేర్ అయ్యాను. తొలి ప్రయత్నంలోనే సివిల్ ఎస్‌ఐగా ఉద్యోగం సాధించడం చాలా ఆనందంగా ఉంది. నా తల్లిదండ్రులు, నా అన్నయ్య కల నెరవేర్చాను. భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగం సాధించడమే నా లక్ష్యం.

9న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - నరసాపురం

రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు నరసాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నరసాపురం నాలుగు కోర్టుల ప్రాంగణంలో మార్చి నెల 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు నరసాపురం పదో అదనపు జిల్లా జడ్జి, సంస్థ ఛైర్మన్ పి.విజయదుర్గ తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని సివిల్ కేసులు, ఫైనాన్స్ కంపెనీ కేసులు, రాజీ కాదగ్గ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, చెక్కు బాకీ కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులు, మనోవర్తి, గృహ హింస కేసులు, బ్యాంకు, బిఎస్‌ఎన్‌ఎల్ మొండి బాకీ కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. సివిల్ కేసు రాజీ అయితే ఇదివరకే కట్టిన కోర్టు ఫీజు వాపసు వస్తుందన్నారు. లోక్ అదాలత్‌లో రాజీ అంతిమ తీర్పు కాబట్టి అప్పీలు చేసుకునేందుకు అవకాశం ఉండదన్నారు. కక్షిదారులు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని తమ కేసులను జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడం ద్వారా తమ విలువైన కాలాన్ని, వ్యయాన్ని ఆదా చేసుకుని, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని తెలిపారు.

ఘనంగా మాతృ భాష దినోత్సవం



తెలుగు తల్లికి పూలమాల వేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - నరసాపురం

స్థానిక బిజిబిఎస్ మహిళా కళాశాలలో అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవాన్ని తెలుగుభాషా విభాగాధిపతి చంద్రకళ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ నూలి నివాస్ హాజరై తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ మన దేశంలో జాతీయ భాషగా హిందీ, రాష్ట్రీయ భాషగా తెలుగును గుర్తించినట్లు చెప్పారు. దేశంలో అన్ని రాష్ట్రాలు ఆయా భాషలు మాట్లాడుతునప్పటికీ దేశభాషలందు తెలుగులెస్సగా అమ్మ ప్రేమగా కొలవబడే తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సి.నీరజ, కె.మధుశాలిని, రాధ, రోజా, మనోహరి, సాగర్, ఝాన్సీ, జ్యోతి పాల్గొన్నారు.

ప్రశాంతంగా పరీక్షలకు సన్నద్ధమవ్వాలి

ప్రజాశక్తి - మొగల్తూరు

విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని నరసాపురంలోని అశ్విని నర్సింగ్ హోమ్ వైద్యులు మాదంశెట్టి కోటేశ్వరరావు, పద్మావతి సూచించారు. మండలంలోని పేరుపాలెంలో ఉన్న కొమ్మూరి సతీష్ జెడిపి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై ఒత్తిడి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబద్ధతతో చదువుకుంటే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చున్నారు. అనంతరం గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది వైద్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గ్రంధి అన్నపూర్ణ, మాజీ సర్పంచి మేళం బన్ను, సత్తినేని త్రినాథ్, పిఎంసి ఇసుకొండ యేసురాజు పాల్గొన్నారు.

ఆర్ఒబి నిర్మాణాన్ని వేగవంతం చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఉండి

ఉండిలో మధ్యలో నిలిచిపోయిన ఆర్ఒబి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలన్ డిమాండ్ చేశారు. ఉండి ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం మండల కార్యదర్శి ధనికొండ శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. వేసవికాలం సమీపిస్తున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సాగు, తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. శివారు ప్రాంతాల ప్రజలకు తాగునీటిని అందించాలన్నారు. కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో కాళ్ల మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ, మండల నాయకులు వీరవల్లి మాధవరావు, మాదాసి గోపీ, రామకూరి వెంకటరత్నం, కింతాడ రమేష్, చిప్పాడ బుచ్చేశ్వరరావు, కిల్లారి తవిటినాయుడు పాల్గొన్నారు.

బాధితులకు చీఫ్ విప్ ముదునూరి పరామర్శ

ప్రజాశక్తి - నరసాపురం

ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురైన మండలంలోని సీతారామపురం సౌత్ గ్రామానికి చెందిన కత్తిమండ నాగరత్నం, దొండపాటి ఆదామ్‌లను ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పరామర్శించారు. అనారోగ్యంతో మృతి చెందిన పిండి సత్యనారాయణ, వాస్యురి సత్యనారాయణ, నల్లి రాజమ్మ, పెంద్ర బోడమ్మ, తాడి మార్తమ్మ కుటుంబ సభ్యులను ప్రసాదరాజు పరామర్శించారు.

నాగరాజుకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - పెనుగొండ

పెనుగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీలో అసిస్టెంట్ మార్కెటింగ్ సూపర్‌వైజర్‌గా పనిచేసిన పి.నాగరాజు ఉద్యోగోన్నతిపై ఏలూరు జిల్లా దెందులూరు మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్‌గా వెళ్తున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ బి.రామాంజనేయులు ఆధ్వర్యంలో నాగరాజు బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ భాస్కర్‌రాజు, నరసింహారావు, కంప్యూటర్ ఎంప్లాయిస్ రాష్ట్ర కార్యదర్శి కోనపరెడ్డి సుధాకర్‌రాజు, యార్డు అసిస్టెంట్స్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్లకు సేవా పురస్కారాలు

ప్రజాశక్తి - ఆకివీడు

వైసిపికి వాలంటీర్లే ప్రధానమని, సిఎం జగన్ కూడా వారికి అగ్రస్థానం ఇచ్చారని డిసిసిబి ఛైర్మన్, ఆ పార్టీ ఉండి నియోజకవర్గ కన్వీనర్ పివిఎల్.నరసింహరాజు అన్నారు. ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను సత్కరించే క్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రం ఆకివీడుతో సహా చెరుకుమిల్లి, ఐ.భీమవరం, కుప్పనపూడి, అజ్జమూరు, దుంపగడప గ్రామాలకు చెందిన వాలంటీర్లను సత్కరించారు. ఐ.భీమవరానికి చెందిన వాలంటీర్ పద్మావతికి అత్యున్నత పురస్కారం సేవా వజ్రతో సత్కరించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ జామి హైమావతి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. అనంతరం పలువురు వాలంటీర్లను సేవారత్న, సేవా మిత్రలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యడ్లపూడి రామకృష్ణ, నగర పంచాయతీ కమిషనర్ కృష్ణమోహన్, ఎఎంసి ఛైర్మన్ షేక్ హనీఫాబీబి, వైస్ ఛైర్‌పర్సన్ ఉప్పల్ సత్యనారాయణ, వంగా యూనిస్ పాల్గొన్నారు.

ఆచంట : ఆచంట ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆచంట రామేశ్వరస్వామి సత్రం ప్రాంగణంలో బుధవారం వాలంటీర్లకు వందన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని పోడూరు, ఆచంట, పెనుమంట్ర, పెనుగొండ మండలాల్లో ఉత్తమ సేవలందించిన గ్రామ, వార్డు వాలంటీర్లకు సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లు ప్రజలకు చేస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు గుబ్బల తమ్మయ్య, సర్పంచి కోట సరోజినీ వెంకటేశ్వరరావు, జక్కంశెట్టి చంటి, సుందర సీతారామ్ పాల్గొన్నారు.

ఉండి : ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వాలంటీర్లు పారదర్శకంగా పని చేస్తున్నారని వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఐందుకూరి శ్రీహరి నారాయణరాజు అధ్యక్షతన బుధవారం వాలంటీర్లకు వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పివిఎల్ నరసింహరాజు హాజరై మాట్లాడారు. అనంతరం మండలంలోని కలిగొట్ల, పాందువ్వ, యండగండి, కోలమూరు, పాములపర్రు, ఉనుదుర్రు, ఉండి గ్రామాల వాలంటీర్లకు సేవావజ్ర, సేవా మిత్ర, సేవారత్న పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ కొరపాటి అనిత, పాములపర్రు సర్పంచి కేసన శాంతికుమారి ఇబ్బసురేష్, యండగండి సర్పంచి గోగులమంద దిన్నె కృష్ణమూర్తి, ఉండి ఉప సర్పంచి గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ, నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి - పాలకొల్లు

రాష్ట్రంలో 50 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని, వారికి గా కార్మిక సంక్షేమ నిధి నుంచి ఒక్క రూపాయి కూడా వీరి సంక్షేమానికి ప్రభుత్వం ఉపయోగించలేదని జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆవేదన వ్యక్తం చేసింది. స్థానిక వెంకటేశ్వర బిల్డింగ్ వర్కర్స్ భవనంలో బుధవారం నిర్వహించిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు గండి రామకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కార్మికుల సంక్షేమానికి కృషి చేసిన వారికే కార్మికులు మద్దతు ప్రకటిస్తారన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నాగరాజు, ఉపాధ్యక్షులు ఆరేటి అంజనేయులు, జిల్లా నేతలు కొక్కిరిపాటి సత్తిబాబు, మల్లుల సత్తిబాబు, గన్నబత్తుల యేసు, ఎం.కోటేశ్వరరావు, దాసరి సత్యనారాయణ, అడ్డాల నారాయ్య పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులు దారుణం

ప్రజాశక్తి - నరసాపురం

జర్నలిస్టులపై వైసిపి నాయకుల దాడులు చాలా దారుణమని టిడిపి పట్టణ కార్యదర్శి కొల్లు పెద్దిరాజు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నిజం నిర్భయంగా చెప్పే మీడియా మిత్రులకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

భీమవరం :పత్రికా స్వేచ్ఛను కాపాడి జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని అలియన్స్ ఆఫ్ బ్యాక్ నాయకులు లంక కృష్ణమూర్తి, దండు శ్రీనివాసరాజు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అనంతపురంలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైసిపి మూకల దాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు. దాడి చేసినవారిని అరెస్టు చేయాలన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - కాళ్ల

మండలంలోని కాళ్లకూరు గ్రామంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన భవన నిర్మాణానికి దాత బుధవారం ఆర్థిక సాయం అందించారు. కాళ్లకూరు గ్రామానికి చెందిన దాట్ల శ్రీవి అనితేజ దాట్ల వెంకట రామరాజు రూ.1,11,116 ఆర్థిక సాయం ఆలయ కార్యనిర్వహణాధికారి మోకా అరుణకుమార్‌కి అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పేరిచర్ల వెంకటేశ్వరరావు, దండు ప్రణవమూర్తిరాజు, బొర్రా బుజ్జి, వేగేశ్న వెంకట రామకృష్ణంరాజు, వేగేశ్న రంగరాజు పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న దాత వెంకటరామరాజు

నరసాపురం... వేడెక్కుతున్న రాజకీయం

జనసేనలో చేరనున్న కొత్తపల్లి సుబ్బారాయుడు!

ఇప్పటికే పోటీలో బొమ్మిడి నాయకర్

టిడిపి నుంచి రేసులో ఇద్దరు అభ్యర్థులు

టికెట్ ఏ పార్టీకిస్తారోనని చర్చలు



ప్రజాశక్తి - నరసాపురం

మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు జనసేనలో చేరనున్నారు. రెండు రోజుల క్రితం వైజాగ్‌లో పవన్‌కళ్యాణ్‌తో ఆయన భేటీ అయినట్లు సమాచారం. ఈ నెలాఖరులోగా పవన్‌కళ్యాణ్ సమక్షంలో సుబ్బారాయుడు, ఆయన సోదరుడు కొత్తపల్లి జానకిరామ్, అనుచరులు జనసేన తీర్థం పుచ్చుకోనున్నారు. రానున్న ఎన్నికల్లో తన సోదరుడు పోటీ చేస్తారని కొత్తపల్లి జానకిరామ్ తెలిపారు. 2009లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించినప్పుడు టిడిపికి రాజీనామా చేసి సుబ్బారాయుడు ప్రజారాజ్యంలో చేరారు. అప్పుడు ఓటమిపాలయ్యాడు. 2012 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎంఎల్ఎగా ప్రసాదరాజుపై గెలుపొందారు. 2014లో వైసిపి తరపున టిడిపి అభ్యర్థి బండారు మాధవనాయుడు చేతిలో ఓడిపోయారు. అనంతరం 2019 ఎన్నికల ముందు కాపు కార్పొరేషన్ పదవికి రాజీనామా చేసి వైసిపిలో చేరారు. 2019 ఎన్నికలకు పోటీకి దూరంగా ఉండి వైసిపి అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు అండగా నిలిచి గెలవడంలో కీలక పాత్ర పోషించారు. జిల్లా కేంద్రం నరసాపురం నుంచి భీమవరం తరలిపోవడంతో సొంత పార్టీకి ఎదురుగా బస్టాండ్ సెంటర్ వద్ద చెప్పుతో కొట్టుకొని నిరసన తెలిపారు. స్థానిక ఎంఎల్ఎ ముదునూరి ప్రసాదరాజుపై విమర్శలు చేశారు. దీనిపై ప్రభుత్వం సుబ్బారాయుడిని సస్పెండ్ చేసింది. రెండేళ్ల నిలకడగా ఉన్న సుబ్బారాయుడు ఇటీవల ఒక్కసారిగా జనసేనలో చేరుతున్నట్లు తెలిపారు. మంగళవారం రాత్రి కొత్తపల్లి అనుచరులు ఐదో వార్డ్ కౌన్సిలర్ వన్నెం రెడ్డి శ్రీనివాస్, గుగ్గిల మురళి విషయం తెలిపి సంబరాలు చేసుకున్నారు. కాపు సామాజిక తరగతికి చెందిన సుబ్బారాయుడు 2009లో ప్రజారాజ్యంలో చిరంజీవి, పవన్‌కళ్యాణ్‌తో పనిచేసిన అనుభవం ఉంది. మెగా ఫ్యామిలీతో సుబ్బారాయుడికి మంచి అనుబంధం ఉంది.

ఇప్పటికే నరసాపురం జనసేన ఇన్‌ఛార్జిగా బొమ్మిడి నాయకర్ ఉన్నారు. కొత్తపల్లి సుబ్బారాయుడు రాకతో జనసేన టికెట్ ఎవరికి ఇస్తారా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. టిడిపి, జనసేన పొత్తులు ఉంటే ఇప్పటికే టిడిపి నుంచి ఎన్ఆర్ఐ, కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి రామ్మోహన్‌నాయుడు, మాజీ ఎంఎల్ఎ బండారు మాధవనాయుడు పోటీ పడుతున్నారు. జనసేన, టిడిపి పొత్తుల్లో భాగంగా సీటు జనసేనకు ఇచ్చినా, టిడిపికి ఇచ్చినా రెండు పార్టీల్లోను ఇద్దరేసి అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పొత్తుల్లో భాగంగా ఎవరికి సీటు ఇచ్చినా తాము పని చేస్తామని నాయకులు తెలుపుతున్నారు. సీటు రాకపోతే కొందరు నాయకులు పార్టీ మారే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. బుధవారం జిల్లా పర్యటనకు విచ్చేసిని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను టిడిపి నరసాపురం ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహన్‌నాయుడు కలిశారు.

కొత్తపల్లి సుబ్బారాయుడు రాజకీయ నేపథ్యం

సుబ్బారాయుడు వరుసగా నరసాపురం నియోజకవర్గం టిడిపి తరపున 1989, 1994, 1999, 2004లో ఎంఎల్ఎగా గెలుపొందారు. ఉమ్మడి రాష్ట్రం ఉండగా గృహ నిర్మాణ, విద్యుత్ శాఖ మంత్రిగా కూడా పనిచేశారు. 1996-1998 సమయంలో నరసాపురం పార్లమెంట్ నుంచి గల్లీ నుంచి ఢిల్లీకి వెళ్లారు. ఆ సమయంలో ఆయన సోదరుడు కొత్తపల్లి జానకిరామ్ ఎన్నికయ్యారు. కొత్తపల్లి సోదరులు నరసాపురం నియోజకవర్గం ప్రజల్లో మంచి పేరు సంపాదించారు. కుమారుడు కొత్తపల్లి నాని నరసాపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా ఉన్నారు. జక్కంపూడి రామ్మోహన్‌రావు, కొత్తపల్లి సుబ్బారాయుడు వియ్యంకులే. ఎన్‌టిఆర్ సమయంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా, చంద్రబాబు సమయంలో విద్యుత్ శాఖ మంత్రిగా సుబ్బారాయుడు పనిచేశారు. మాజీ హోంమంత్రి చేగొండి హరిరామ జోగయ్య శిష్యుడు కొత్తపల్లి సుబ్బరాయడు. సాధారణ మున్సిపల్ కౌన్సిలర్ స్థాయి నుంచి ఎంపీ స్థాయికి ఎదిగారు.

'సుబ్బారాయుడు వెంటే ఉంటాం'

మొగల్తూరు :మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు రాజకీయంగా ఏ పార్టీలోకి చేరినా తామంతా ఆయన వెంటే ఉంటామని అభిమానులు ప్రకటించారు. ఆయన అభిమానులు మొగల్తూరులోని టిఆర్‌కె కారు బజార్‌లో బుధవారం సాయంత్రం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఆయన రెండు దశాబ్దాలుగా ఎంఎల్ఎగా, మంత్రిగా, ఎంపీగా నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. ఆయన రాజకీయంగా చైతన్యవంతంగా లేని లోటు నియోజకవర్గంపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. ఆయన ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీలోకి వెళ్లి ఎన్నికల్లో పోటీ చేసినా గెలుపు కోసం తామంతా కృషి చేస్తామని తెలిపారు.



కొత్తపల్లి సుబ్బారాయుడి అభిమానులు

అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతం వరకు ప్రదర్శనగా వెళ్లి బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో కర్రి వీరస్వామి, పట్టా రజనీకుమారి, ముక్కు పుల్లయ్య, పెంకె రామకృష్ణ, దొంగ స్వామి, గురూజు శ్రీను, దేశంశెట్టి శ్రీను, దూసనపూడి కోటి, గుడాల చింతన్న, కొల్లాటి నాగరాజు, పెద్దపాటి వర్మ, దొంగ శ్రీను, కె.అజయ్, నల్లం పద్మారావు, రామస్వామి పాల్గొన్నారు.

మహా విప్లవ నేత లెనిన్

రెడ్‌బుక్స్ డేలో సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం



ఆకివీడు : మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

ప్రజాశక్తి - ఆకివీడు

ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు ప్రణాళిక విడుదలైన రోజు ఫిబ్రవరి 21 అని సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పార్టీ పట్టణ కార్యదర్శి కె.తవిటినాయుడు అధ్యక్షతన రెడ్ బుక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ మార్క్స్, ఎంగిల్స్ రచించిన సిద్ధాంతాన్ని రష్యా అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. అక్కడ లెనిన్ విప్లవాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కమ్యూనిస్టు సిద్ధాంతం కార్మిక, కర్షక సిద్ధాంతంగా ప్రపంచవ్యాప్తి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.వలి, బి.రాంబాబు, ఎస్.సూరిబాబు, ఎస్.ఉదయకుమారి, బివి.వర్మ, ఎర్ర కృష్ణవేణి, బి.పార్వతి పాల్గొన్నారు.

ఆచంట : మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితుల్లో అమలు చేసిన మహా విప్లవ నేత లెనిన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలన్ అన్నారు. మార్టేరులో లెనిన్ శత వర్థంతిని, రెడ్ బుక్స్ డే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ విప్లవం విజయం సాధించాలంటే కార్మిక వర్గం తన సహజ మిత్రులైన రైతాంగాన్ని ఉద్యమంలో భాగస్వాములు చేయాలని అన్నారు. ఆనాడు లెనిన్ మార్క్సిజన్ సిద్ధాంతాన్ని నిర్దిష్టంగా అమలు చేయడం ఎలాగో కార్మిక వర్గానికి బోధించి ఆచరణలో చేసి చూపించాడని కొనియాడారు. ప్రపంచంలోనే తొలి సోషలిస్ట్ విప్లవాన్ని సోవియట్ యూనియన్‌లో సాధించిన తొలి ధీరుడు లెనిన్ అన్నారు. ఆయన చూపిన మార్గంలోనే కార్మికులు, కర్షకులు దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తున్నారన్నారు. ఆ పోరాటాలకు సిపిఎం ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. వ్యవసాయ కార్మికురాలు పడాల నాగలక్ష్మి, ఆశా వర్కర్ పిల్లి లక్ష్మీదుర్గ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, సిపిఎం పెనుమంట్ర మండల కార్యదర్శి కుసంపూడి సుబ్బరాజు, కెవిపిఎస్ మండల కార్యదర్శి బత్తుల విజయ్, రుద్ర రామాంజనేయులు పాల్గొన్నారు.

తణుకు రూరల్ : దోపిడీని అంతం చేయాలంటే ఉద్యమాలు, పోరాటాలే మార్గమని 1848 ఫిబ్రవరి 21వ తేదీన కారల్ మార్క్స్ - ఎంగిల్స్ రచించి విడుదల చేసిన 23 పేజీల అతి చిన్న కమ్యునిస్ట్ ప్రణాళిక పుస్తకం వెల్లడించిందని శ్రీశ్రీ సేవా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పి.దక్షిణామూర్తి అన్నారు. కమ్యూనిస్ట్ ప్రణాళిక విడుదలైన ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా రెడ్ బుక్స్ డే జరుపుతున్న సందర్భంగా స్థానిక శ్రీశ్రీ సేవా విజ్ఞాన కేంద్రం ధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఈ సదస్సుకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. సమకాలీన ఆర్థిక, రాజకీయ అంశాలకు రెడ్ బుక్స్‌లో పరిష్కారం దొరుకుతుందన్నారు. దారిదీపం మాసపత్రిక సంపాదకులు డివివిఎస్.వర్మ మాట్లాడుతూ నేడు మనదేశం, రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం రెడ్ బుక్స్‌లోనే దొరుకుతాయన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ మాట్లాడుతూ సమకాలీన రాజకీయ పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నారు. కార్మికులు, రైతాంగం ఐక్యంగా ఉద్యమించినప్పుడే ప్రజల బతుకులు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం నాయకులు కవురు వెంకటేశ్వర్లు, ఆల్‌ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి, రిటైర్డ్ ప్రిన్సిపల్ సంకు మనోరమ, శ్రామికమహిళ జిల్లా- నాయకురాలు ఎ.అజయకుమారి, విజ్ఞాన కేంద్రం బాధ్యులు పిఎల్.నరసింహరావు పాల్గొన్నారు.



ఆచంట : మాట్లాడుతున్న సిపిఎం నాయకులు గోపాలన్

అక్రమ కట్టడాలు తొలగింపు

ప్రజాశక్తి - ఆచంట

ఆచంటకు చెందిన మనవర్తి రామలక్ష్మి, సత్యనారాయణ, శ్రీనివాస్‌లు అక్రమంగా డ్రెయినేజీని పూడ్చివేసి జి ప్లస్ టు భవనం నిర్మించారని అదే గ్రామానికి చెందిన నంబూరి రాజ్‌కుమార్ హైకోర్టులో 2020లో పిటిషన్ వేసినట్లు పంచాయతీ కార్యదర్శి నరసింహరావు తెలిపారు. దీనిపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అక్రమాలను తొలగించాలని ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం పంచాయతీ అధికారులు డ్రెయినేజీ పూడ్చివేసి కట్టిన టాయిలెట్ రూమ్‌ను యంత్రాల సహాయంతో తొలగించారు. లిఫ్ట్‌కి సంబంధించి రెండు పిల్లర్స్‌ను తొలగించేందుకు అధికారులు శ్రమిస్తున్నారు.

25న పాలకొల్లులో మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి - పాలకొల్లు

ఫెడరేషన్ ఆఫ్ క్షత్రియ సేవా సంఘం, క్షత్రియ సంక్షేమ పరిషత్, అల్లూరి సీతారామరాజు సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ ఆదివారం పాలకొల్లు క్షత్రియ కళ్యాణ మండపంలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పరిషత్ అధ్యక్షులు భూపతిరాజు విశ్వనాథరాజు కార్యదర్శి డాక్టర్ కెఎస్‌పిఎన్.వర్మ బుధవారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ శిబిరంలో ఆర్థోపెడిక్, న్యూరో సర్జరీ, యూరోలజీ, కార్డియాలజీ, ఆంకాలజీ, కంటి వైద్య నిపుణులు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

యశోద కృష్ణయ్యకు మాజీ ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - ఉండి

ఇటీవల ఆగంతకుని దాడిలో స్వల్ప గాయాలతో బయటపడిన ఐ టిడిపి జిల్లా అధ్యక్షులు యశోద కృష్ణయ్యను ఉండి మాజీ ఎంఎల్ఎ శివరామరాజు బుధవారం సాయంత్రం పరామర్శించారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ యశోద కృష్ణయ్య టిడిపి ఉండి నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యునిగా ఉన్నారని, అటువంటి వ్యక్తిపై గుర్తుతెలియని వ్యక్తి హత్యాయత్నానికి పాల్పడటం బాధాకరమన్నారు. నిందితులను పోలీసులు పట్టుకుని చర్యలు తీసుకోవాలన్నారు. యశోద కృష్ణయ్యను మాదిరెడ్డి సూర్యసత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు రుద్రరాజు సూర్యనారాయణరాజు, ఉండి ఎఎంసి మాజీ ఛైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, నాయకులు మోపిదేవి నాగ శ్రీనివాస్, నీలం సూర్యనారాయణ, పొత్తూరి ఫణి, పొత్తూరి ప్రసాద్‌రాజు, చిరపు ప్రసాద్ పరామర్శించారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యాన పలు సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు రోటరీ క్లబ్ బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించింది. జిల్లా 3020 గవర్నర్ రావూరి సుబ్బారావు పాలకొల్లు రోటరీ క్లబ్‌ను బుధవారం సందర్శించారు. క్లబ్ సభ్యులు మాంటిస్సోరిస్ స్కూల్‌లో స్వాగతం పలికారు. క్లబ్ సభ్యులుతో క్లబ్ అసెంబ్లీ నిర్వహించారు. గవర్నర్ క్లబ్ చేయాల్సిన కార్యక్రమాలు, సూచనలు, సలహాలు అందించారు. మద్దాల వాసు ధన సహాయంతో పేద విద్యార్థికి సైకిల్ అందించారు. ఎస్‌కెపిటివిఆర్ స్కూలులో అధ్యక్షులు పెనుమాక రామ్మోహన్ ఆర్థిక సహాయంతో స్కూల్‌కి 20 కుర్చీలను బహుకరించారు. ఎంఎంకెఎన్‌ఎం హైస్కూల్లో వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం సత్య కాలనీలో పేదవారికి రాపాకా రత్నరాజు ఆర్థిక సాయంతో 50 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. బివిఆర్‌ఎం మున్సిపల్ హైస్కూలులో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు చందక రాము ఆర్థిక సహాయంతో 132 మందికి పరీక్ష అట్టలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుమాక రామ్మోహన్, సెక్రటరీ రావాడ సతీష్ , ట్రెజరర్ ముత్యాల ప్రదీప్, అసిస్టెంట్ గవర్నర్ ఇమ్మిడి రాజేష్, పాస్ట్ ప్రెసిడెంట్ మద్దాల వాసు, మద్దాల రాంప్రసాద్, ముత్యాల శ్రీనివాస్, డాక్టర్ సంజయ్, మైగాపుల రాంబాబు, కటారి నాగేంద్రకుమార్, చందక రాము, పోతాబత్తుల సత్యనారాయణ, ఎన్.మూర్తి, కానూరి ప్రభాకర్ పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

వైసిపికి కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు ఎంఎల్ఎ నిమ్మల ఫిర్యాదు

ప్రజాశక్తి - పాలకొల్లు

వైసిపికి కొమ్ముకాస్తున్న కొందరు అధికారులు, ఉద్యోగులు తప్పులు చేసి చిక్కులు తెచ్చుకోవద్దని పాలకొల్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు తెలిపారు. మరో 50 రోజుల్లో ఎన్నికలు రాబోతున్న తరుణంలో ఉద్యోగ విధులను దుర్వినియోగం చేస్తున్న కొందరు అధికారులు, ఉద్యోగుల తీరుపై ఆయన జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ పాలకొల్లులో మెప్మా, డ్వాక్రా, ఆసరా పేరుతో మహిళలను వైసిపి కార్యక్రమాలకు తరలించేందుకు మున్సిపల్ కమిషనర్, మెప్మా ఉద్యోగులు సహకరించారని ఆరోపించారు. నియోజకవర్గంలో కొందరు వాలంటీర్లు కూడా వైసిపి ప్రభుత్వానికి ప్రచారం చేయడం సరికాదన్నారు. రానున్న టిడిపి, జనసేన ప్రభుత్వం భవిష్యత్తులో వాలంటీర్లను కొనసాగించి బలోపేతం చేయడంతో పాటు చాలీచాలని రూ.5 వేలు జీతాన్ని పెంచాలనే ఆలోచనతో ఉందన్నారు. చదువుకున్న యువత రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేయాలే గాని ఒక పార్టీకి కాదన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా జరిగేలా చేయాలని కోరారు.

క్రైస్తవులందరూ న్యాయం వైపు నిలబడాలి

మహాసేన అధ్యక్షులు రాజేష్

ఉండి :క్రైస్తవులందరూ న్యాయం వైపు నిలబడాలని మహాసేన అధ్యక్షులు సరిపెల్ల రాజేష్ అన్నారు. ఉండి కోట్ల ఫంక్షన్ హాలులో ఐఎఫ్‌సిసి రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ఉండి నియోజకవర్గ సేవకుల ఆత్మీయ సదస్సులో ముఖ్య అతిథులుగా ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు, మహాసేన అధ్యక్షులు సరిపెల్ల రాజేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, క్రైస్తవ నాయకులు ఐపిసి కరుణకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కరుణకుమార్ మాట్లాడుత వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టేందుకు దైవజనులందరూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించాలని వారు కోరారు. మహాసేన అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ క్రిస్టియన్ ఆస్తులపై దాడులు చేయడం వల్లే తాను వైసిపి నుంచి బయటికి వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు చుక్కా సాయిబాబు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు గేదెల జాన్, నేతల బేబి, పలు క్రైస్తవ సంఘాల నాయకులు, దైవజనులు పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్‌ను కలిసిన ఎంఎల్ఎ నిమ్మల

ప్రజాశక్తి పాలకొల్లు

భీమవరం పర్యటకు వచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు కలిసి సత్కరించారు. రైతుల సమస్యలు వివరించి టేకుతో తయారుచేసిన ఎడ్ల బండిని బహుకరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ నిమ్మల మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 15 నియోజకవర్గాలకు 15 గెలిచి ఇస్తామని పవన్‌కళ్యాణ్‌కు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎపి మేలు కోసం టిడిపి, జనసేన కలయిక అవసరమనే క్లారిటీతో పవన్ కళ్యాణ్ ఉన్నారని తెలిపారు. మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ కూడా పవన్ కళ్యాణ్ ను కలిశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఉండి

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణంతో ఎన్ఆర్‌పి అగ్రహారంలో పారిశుధ్య సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆ గ్రామ సర్పంచి సూరవరపు కనకదుర్గ వెంకటాచార్యులు అన్నారు. మండలంలోని ఎన్ఆర్‌పి.అగ్రహారం వినాయక స్వామి ఆలయం వద్ద నుంచి రూ.రెండు లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు సర్పంచి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ తమ గ్రామంలో పారిశుధ్య సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటు న్నామన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చిన నిధులను నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు ఆదేశాల మేరకు డ్రెయినేజీ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సూరవరపు వెంకటాచార్యులు, జెసిఎస్ మండల కన్వీనర్ రామకృష్ణ, పోతురాజు పాల్గొన్నారు.

చీఫ్ విప్‌ను కలిసిన ఎస్ఐ

ప్రజాశక్తి - నరసాపురం

మొగల్తూరు ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె.వెంకటరమణ ప్రభుత్వ చీఫ్ విప్, ఎంఎల్ఎ ముదునూరి ప్రసాదరాజును ఆయన నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమర్థవంతంగా విధులు చేపట్టాలని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - ఉండి

మండలంలోని కలిగొట్ల గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన భూపతి రవికుమార్ కుటుంబానికి ఉండి మాజీ ఎంఎల్ఎ శివరామరాజు బుధవారం సాయంత్రం రూ.పదివేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, గ్రామ సర్పంచి మాదిరెడ్డి సూర్య సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు రుద్రరాజు సూర్యనారాయణరాజు, నాయకులు మోపిదేవి శ్రీనివాస్, నీలం సూర్యనారాయణ, చిరపు ప్రసాద్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE, WEST GODAVARI DISTRICT AT ELURU
E.P. No.94 of 2012 in O.S. No. 28 of 2009

Between:
Jhansi Krishna Holdings, Represented by It's Managing Partner Aluri Krishna Prasad ... Decree Holder
AND
1)Gutta Ravi Babu 2)Gutta Bharathi 3)Koneru Ramesh Kumar 4)Koneru Annapurana 5)Shrirarn Chits Limited, rep. by It's Branch Manager, Governorpet, Vijayawada. ...Judgment Debtors

పై నెంబరు దావా డిక్రీ దావా క్రింద 4వ జెడిఆర్ స్వాధీన హక్కుభుక్తములలో యుండి ఫైలు జప్తు కాబడిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కోర్టువారు బహిరంగ వేలం వేయుటకు ది. 14-03-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కనుక వేలంలో పాల్గొనదలచిన వారు సదరు తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై వేలంలో పాల్గొనవచ్చును.

వేలం కావలసిన స్థిరాస్థి షెడ్యూలు

Item No.1:
An extent of 97.2/9 Square Yards site in which 3/8 th joint right with RCC Building with electrical and wooden fittings, D.No.4-15-1/1, Municipal 'Af Ward, TSN Nos.74 and 75, Block No.4, Assessment No.3722, Uka Sandu, Agraharam, Eluru Municipal Corporation Area, Eluru, West Godavari District, Eluru Sub-Registry bounded by:
East : Site belongs to Municipal Corporation - 45'9"
South : Site belongs to Municipal Corporation -17'0"
West : Site belongs to Municipal Corporation -44'0"
North : Item No.2 property -22'0"

Item No.2 :
An extent of 1002 7/9 Square Yards site in which 3/8th joint right with RCC Building with electrical and wooden littings, D.No.4-15-1/1, Municipal 'A' Ward, TSN Nos.74 and 751 Block No.4, Assessment No.3722, Uka Sandu, Agrahatam, Eluru Municipal Corporation Area, Eluru, West Godavari District, Eluru Sub-Registry bounded by:
East : Property belongs to Guduru Siva - Subrahmanyam and others ... 7 7'4"
South : Some extent site belongs to Municipals Corporation & Some extent Item No.1 ... 101'6"
West : House site belongs to Kora Sikhs Krishnumurthy and others ... 108'.8"
North : Municipal Lane ...93'.9"

Item No.3 :
An extent of 97.2/9 Square Yards site in which 1/16th joint right with RCC Building with electrical and wooden fittings, D•No.4-15-1/1, Municipal 'A' Ward, TSN Nos.74 and 75, Block No.4, Assessment No.3722, Uka Sandu, Agraharam, Eluru Municipal Corporation Area, Eluru, West Godavari District, Eluru Sub-Registry bounded by:
East : Site belongs to Municipal Corporation ...45/9"
South : Site belongs to Municipal Corporation ...17'0"
West : Site belongs to Municipal Corporation ...44'0"
North : Item No.4 property ...22'0"

Item No.4 :
An extent of 1002 7/9 Square Yards site in which 1/16 th joint right with RCC Building with electrical and wooden fittings, D.No.4-15-1/1, Municipal 'A' Ward, TSN Nos.74 and 75, Block No.4, Assessment No.3722, Uka Sandu, Agraharam, Eluru Municipal Corporation Area, Eluru, West Godavari District, Eluru Sub-Registry bounded by:
East : Property belongs to Guduru Siva Subrahmanyam and others ...77'4"
South Some extent site belongs to Municipal-Corporation & Some extent Item No.3 ...101'6"
West House site belongs to Kora Sikha -- Krishnamurthy and others ...108'.8"
North Municipal Lane ... 93'.9"

- Item Nos. 1 to 4 abutting each other and consisting as one plot and total extent of Item Nos. 1 to 4 is 481 Square Yards or 402.263 Square Meters Site in which RCC Building with electrical and wooden fittings.
- D.Hr. values the schedule property is Rs.25,00,000/- (Rupees twenty five lakhs only)
- Amen Value Rs.1,21,34,000/- One Crore twenty one lakhs thirty four thousand only)
- Market Value Rs.2,88,60,000/- (Two Crores Eighty eight Lakhs Sixty Thousand only)

Auction Date : 14-03-2024
The above sale is subject to Mortgage Decree Debt:
Eluru,
Dt : 18-02-2024

T.Anjaneyulu,
K.Anjaneyulu,
Advocates for Decree Holder
Near Karim Hotel, NRP road, Gandhi Nagar, Vijayawada - 520003.
Ph : 9346787250.